ప్రజాశక్తి

శుక్రవారం 1 సెప్టెంబర్ 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



కృష్ణాజిల్లా దావాజీగూడెంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

సిపిఎం సమరభేరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, పెరిగిన ధరలను తగ్గించాలని, విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం చేపట్టిన 'సమరభేరి' ప్రచారయాత్ర గురువారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో కొనసాగింది. కృష్ణాజిల్లాలో గోడప్రతులను ఆవిష్కరించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. విజయవాడలో పలుచోట్ల పెరిగిన ధరలకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు.

... వార్తలు లోపలి పేజీల్లో



పెరిగిన పెట్రోల్ ధరలను తగ్గించాలని విజయవాడ గవర్నరుపేటలో ఆటోను తాడుతో లాగుతూ నిరసన తెలుపుతున్న ముఠా కార్మికులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

స్థానికులకు ఉద్యోగాలు

- ఫ్యాక్టరీలు, పరిశ్రమల్లో 75 శాతం ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి
- జిఒ 21 అమలు తీరుపై అధికారుల ఆరా
- సమగ్ర నివేదిక రూపొందించే పనిలో యంత్రాంగం
- మండల స్థాయిలో కమిటీల ఏర్పాటు



ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్టరీలు, పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాల కల్పనపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. దీనిపై పూర్తి స్థాయిలో నివేదికను రూపొందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎన్టీఆర్ జిల్లాలో ఎన్ని పరిశ్రమలు ఉన్నాయి, ఎన్ని ఫ్యాక్టరీలు ఉన్నాయి, వాటిల్లో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయి, అందులో ఎంత మంది స్థానికులు ఉన్నారు, 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలనే నిబంధనలు అమలుపై సమగ్ర నివేదికను రూపొందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీని కోసం ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ అంశంపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పరిశ్రమలు, లేబర్, ఉపాధి శిక్షణ శాఖల జిల్లా అధికారులతో ఇటీవల జిల్లా కలెక్టర్ డిల్లీరావు సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జీఓ నెంబరు 21 అమలు తీరు, స్థానికులకు 75 శాతం ఉద్యోగాల కల్పనపై సమగ్ర నివేదిక రూపొందించడం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై చర్చించారు. జిల్లా స్థాయిలో కమిటీలు వేసి నివేదికలు రూపొందిస్తే స్పష్టత లోపించే (మిగతా 6లో)

పారదర్శకంగా ఓటర్ల జాబితా

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ



ఓటర్ల జాబితా పరిశీలనపై సూచనలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ఓటరు జాబితాలో మార్పులు చేర్పులను నిశితంగా పరిశీలించి పారదర్శకమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్పెషల్ సమరి రీవిజన్-2024లో భాగంగా ఓటరు జాబితాలో తొలగింపు, మార్పు చేర్పులను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని మాచవరం 185, 186 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని గృహాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. పశ్చిమ నియోజకవర్గం భవానీపురంలో పలు పోలింగ్ స్టేషన్ పరిధిలో సంబంధిత ఓటర్ల జాబితాతో వారి ఇంటి వద్దే పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితా ప్రకారం 16 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఓటర్ల జాబితాను బూత్ లెవల్ అధికారులు, ఏజెంట్ల సమన్వయంతో క్షేత్రస్థాయిలో ఇంటింటిని సందర్శించి పరిశీలిస్తున్నట్లు చెప్పారు. బిఎల్‌వోల పరిశీలనలో తొలగించేందుకు గుర్తించిన ఓటర్లను క్షేత్రస్థాయిలో నూరు శాతం పరిశీలించాలని బూత్ లెవల్ అధికారులను ఆదేశించామన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల రిటైనింగ్ అధికారి కనీసం 1000, స్పెషల్ ఆఫీసర్ 500, కలెక్టర్ (మిగతా 6లో)

సాఫ్ట్‌వేర్ మార్పుతో నిలిచిన రిజిస్ట్రేషన్లు

నేటి నుంచి నిముషాల్లో డాక్యుమెంట్లు

ప్రజాశక్తి-విజయవాడ, మచిలీపట్నం అర్బన్

ఎన్‌టిఆర్, కృష్ణాజిలాల్లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో ప్రభుత్వానికి ఒక్క రోజులోనే కోట్లాది రూపాయల రాబడి నిలిచిపోయింది. సాయంత్రం ఒకటి, అర జరిగినా అంతా సాఫీగా జరగలేదు. రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. కొత్త సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేస్తుండటంతో తాత్కాలికంగా అంతరాయం ఏర్పడినట్లు ఉద్యోగులు తెలిపారు. రోజు వారీగా జరుగుతున్న తప్పొప్పులు, దొంగ డాక్యుమెంట్ల నివారణ, సులువైన పద్ధతిలో, త్వరగా సేవలు అందించే దానిలో భాగంగా రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు విజయవాడ నగరంలోని గాంధీనగర్, గుణదల, పటమట రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనూ కొత్త సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేస్తున్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్స్‌కు ఆధార్ బేస్డ్‌గా ఇక నుంచి రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. దొంగ డాక్యుమెంట్లు నివారణకు ఈ కొత్త సాఫ్ట్‌వేర్ ఎంతో ఉపకరిస్తుందని అధికారులు వివరిస్తున్నారు. సాధారణంగా విజయవాడలో గిఫ్ట్ డీడీలు, (మిగతా 6లో)



65వ నెంబర్ జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామస్తులు

...వార్త 8లో

15 మంది విద్యార్థులకు అస్వస్థత

- గంటకుపైగా ఎండలోనే
- నిర్మలా యాజమాన్యం నిర్లక్ష్యం
- పాఠశాల యాజమాన్యానికి నోటీసులు : డిఇఒ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్



అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

విజయవాడలోని పటమట నిర్మలా స్కూల్ విద్యార్థులు గురువారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు, విద్యాశాఖాధికారులు సకాలంలో చర్యలు తీసుకుని తక్షణమే ప్రాథమిక చికిత్స అందించడంతో విద్యార్థులు సురక్షితంగా ఉన్నారు. ఒక విద్యార్థికి మాత్రం నిర్మలా స్కూల్ ఎదుట ఉన్న ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో ఐవి ఫ్లూయిడ్స్ ఎక్కించారు. ప్రస్తుతానికి విద్యార్థులు అందరూ సురక్షితంగా ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుహాసిని తెలిపారు. పటమటలోని నిర్మలా హైస్కూల్లో ఎప్పటిలాగానే గురువారం ఉదయం తొమ్మిది గంటలకు పాఠశాల ఆవరణలో ప్రార్థన జరుగుతుంది. అయితే ప్రార్థన సమయంలోనే స్కూల్లో టీచర్ రిటైర్‌మెంట్ సభను నిర్వహించారు. దీంతో విద్యార్థులు సుమారు గంటకుపైగా ఎండలో నుంచోవాల్సిన పరిస్థితి ఎదురైంది. ఎండ తీవ్రత కారణంగా విద్యార్థులు 30 మందికిపైగా సొమ్మసిల్లి పడిపోయారు. వీరిలో 15 మంది విద్యార్థులు తలనొప్పి, తలతిరగడం వంటి లక్షణాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అధికారులు వెంటనే స్పందించడంతో వైద్య సిబ్బంది అక్కడకు చేరుకుని విద్యార్థులకు ఓఆర్ఎస్ ద్రావణం, ఫ్రూట్ జ్యూస్ ఇవ్వడంతో పాటు ప్రాథమిక చికిత్సను అందించారు. ఒక విద్యార్థికి తీవ్ర అస్వస్థతకు (మిగతా 6లో)

దుర్గమ్మను దర్శించుకున్న తెలంగాణ మంత్రి తలసాని



శ్రీనివాసయాదవ్‌కు ప్రసాదం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి దుర్గమ్మను గురువారం తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మరియు సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

అన్నదానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం ఫ్రెండ్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నిరుపేదలైన వారికి ప్రేమవిందు (అన్నదానం) జరిగింది. రాష్ట్ర రజక జనసేవా సంఘం ఉపాధ్యక్షులు జె టి రాజేంద్ర ప్రసాద్ 70 వ పుట్టినరోజు సందర్భంగా ఈ అన్నదానం నిర్వహించారు. వారికి సంస్థ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల, హన్న, సునీల్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై వివరాలివ్వాలి

ప్రజాశక్తి - నందిగామ : కేంద్ర ప్రభుత్వ నిధులతో గహ నిర్మాణాలు పూర్తి చేయాలని ఎన్టీఆర్ జిల్లా డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎపి హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు డిమాండ్ చేశారు. గురువారం హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాదర్ వలీని కలిశారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్మన్ కేశినేని నాని ఆదేశాల ప్రకారం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులతో 1,50,000 హౌసింగ్ డిపార్ట్‌మెంట్, 18000 ఎంజీఎన్ఆర్ఇజిఎస్, 12000 స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మొత్తం కలిపి 1,80,000 కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. నందిగామ నియోజకవర్గంలో 11947 గహాలు మంజూరు కాగా, కేవలం 3081 గహాలు మాత్రమే పూర్తయ్యాయని, మిగతా గహాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు.

నియామకం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పనిచేసిన మందా నాగమల్లేశ్వరరావును జగనన్న రాష్ట్ర అభిమాన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి, నియామక పత్రాన్ని జగనన్న రాష్ట్ర అభిమాన సంఘం అధ్యక్షులు కావూరి జయకుమార్ అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల నిర్మాణంలో భాగంగా గురువారం కావూరి జయకుమార్ ఇబ్రహీంపట్నం వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024లో జగనన్న విజయమే లక్ష్యంగా మీ వంతుగా కషి చేసి జగనన్న రాష్ట్ర అభిమాన సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు కూడా జగనన్న రాష్ట్ర అభిమాన సంఘంలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు దేవరకొండ మల్లికార్జునరావు, వైయస్సార్ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ రీజనల్ అధ్యక్షులు షేక్ జానీ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ గిరిప్రదక్షిణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా దేవస్థానం పాలకమండలి, ఆలయ ఇఒ, భక్తుల ఆధ్వర్యంలో దుర్గమ్మ గిరి ప్రదక్షిణ కార్యక్రమం గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా లోకకళ్యాణార్థం వేదపండితుల మంత్రోచ్చరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్ ఎంట్రన్స్) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లకు ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తంగా పూజలు నిర్విహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు మరియు ఆలయ అధికారులు పాల్గొని గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా సాగింది.

కౌన్సిలర్లు గైర్హాజరు... సమావేశం వాయిదా



వెలవెలబోతున్న సమావేశ మందిరం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగరపంచాయతీ కౌన్సిల్ సమావేశానికి హాజరుకాని 16 మంది అధికారపక్ష కౌన్సిలర్లు గైర్హాజరు అవటంతో చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి వాయిదా వేశారు. గురువారం చైర్ పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. అధికార పక్షానికి చెందిన చైర్పర్సన్ తో కలిసి 17 మంది సభ్యులకు గానూ చైర్పర్సన్ మినహా మిగిలిన వారు హాజరు కాలేదు. ప్రతి పక్షానికి చెందిన ముగ్గురు టిడిపి సభ్యులతో కలిపి నలుగురు మాత్రమే కౌన్సిల్ మీటింగ్‌కు రావడంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేసినట్లు చైర్‌పర్సన్ వెల్లడించారు. ఒప్పందం ప్రకారం రెండేళ్లకే చైర్ పర్సన్ రాజీనామా చేయకపోవడంతో ఇటీవల ఎమ్మెల్యే రక్షణనిధి 16 మంది సభ్యులతో కలిసి రాజీనామా చేయించి అనుకున్న ప్రకారం మోదుగ ప్రసాద్‌కు చైర్పర్సన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, వైసిపి అధినేతలకు వినతిపత్రాన్ని అందజేశారు. అప్పటివరకు తాము ఎవరం కౌన్సిల్ సమావేశానికి హాజరుకాబోమని పలువురు సభ్యులు స్పష్టం చేశారు ఆ ప్రకారంగానే గురువారం జరిగిన సమావేశానికి హాజరు కాలేదని పలువురు తెలిపారు.

2న రక్తదాన శిబిరం

జగ్గయ్యపేట : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కిషోర్‌కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఈ నెల 2వ తేది ఉదయం 8.00 గంటల నుంచి జనసేన పార్టీ ఆదేశాల మేరకు మునుపెన్నడూ లేని విధంగా సేవ కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కోదాడ రోడ్ లో గల వెంకటసన్ని మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ నందు తలసీమియా బాధిత పిల్లల కోసం ఏర్పాటు చేయుచున్న ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నియోజకవర్గ ప్రజానీకం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రతి ఒక్కరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. రక్త దాతలు అందరికి ప్రముఖ బిఎండబ్ల్యుఎస్ కంపెనీచే జగ్గయ్యపేట జనసేన పార్టీ తరుపున రూ.లక్ష ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - సింగ్‌నగర్ : దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో సమస్యలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పరిష్కారం లభిస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 63 వ డివిజన్ 279 వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉడాకాలనీలో విస్తతంగా పర్యటించి.. 215 గడపలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిడిఒ జగదీశ్వరి, నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క జాబు రాకపోగా యువత పూర్తిగా నిర్వీర్యం అయ్యిందనీ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ధ్వజమెత్తారు. సీఎం జగన్ ప్రతిపక్షంలో ఉండగా హామీల వర్షం కురిపించి యువతకు మొండి చెయ్యి చూపించారని అమ్మిశెట్టి వాసు విమర్శించారు. తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ లో ఆ డివిజన్ అధ్యక్షులు తోట శ్రీను ఆధ్వర్యంలో గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిసెట్టి వాసు సమక్షంలో పెద్ద ఎత్తున స్థానిక యువకులు, పెద్దలు, మహిళలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్రీమతి పోతిరెడ్డి అనిత , దోమకొండ అశోక్ ,పోతిరెడ్డి రమణ , హరి ప్రసాద్ ,కొవ్వూరి కిరణ్ మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆదర్శప్రాయులు జోసెఫ్

వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ : స్వాతంత్ర్య సమర యోధులుగా, రాజ్యసభ సభ్యుడు, శాసన మండలి సభ్యులుగా విశిష్ట సేవలందించిన అప్పికట్ల జోసెఫ్ ఆదర్శప్రాయులు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో అప్పికట్ల జోసెఫ్ 28వవర్ధంతి సభ గురువారం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతికి, విజయవాడ రైల్వే డివిజన్ అభివద్ధికి ఎంతో కషి చేసిన జోసెఫ్, చిన్నతనంలోనే స్వాతంత్ర్య సంగ్రామంలో జైలు జీవితం గడిపి దేశం కోసం శ్రమించిన యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవి పటేల్,నగర మాజీ డిప్యూటీ మేయర్ గ్రిటన్, పేరిపోగు వెంకటేశ్వరరావు, బూదాల శ్రీను, నలుకుర్తి రమేష్, అనుపర్తి గుప్త తదితరులు పాల్గొన్నారు.

టిడిపి శ్రేణుల సంబరాలు



యువగళం కేక్ కట్‌చేస్తున్న ఎంఎస్ బేగ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అన్ని వర్గాలకు భరోసానిస్తూ సాగుతున్న యాత్ర యువగళం పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు పడుతున్నారని టిడిపి పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ అన్నారు. గురువారం యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి దనేకుల వెంకట సుబ్బారావు, పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతున్న సందర్భంగా తెదేపా నేతలు సంబరాలు చేసుకున్నారు. కొండపల్లి రైల్వేస్టేషన్ సెంటర్‌లో యువనేతకు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. యువగళం 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీలో మూడు కిలోమీటర్ల సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో మాజీ మంత్రి దేవినేని ఉమా, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. యువగళం ద్వారా 64 బహిరంగసభలు, 132 ముఖాముఖి సమావేశాలు, 8 రచ్చబండ, 10 ప్రత్యేక కార్యక్రమాల్లో యువనేత పాల్గొన్నారు. ఇప్పటి వరకు 77 నియోజకవర్గాల్లో 2710 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది. మొత్తం 185 మండలాలు, మున్సిపాలిటీలు, 1675 గ్రామాల మీదుగా లోకేశ్ పాదయాత్ర చేశారు. రోజుకు సగటున 13.5కి.మీ మేర పాదయాత్ర సాగిందని తెలిపారు.



మాట్లాడుతునన రవీందర్ నాయక్

సైన్స్‌పై సమావేశం

పెనుగంచిప్రోలు : విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు నేటి సాంకేతికతను అందిపుచ్చుకుని పాఠశాలల అభివద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి డి.రవీందర్ నాయక్ అన్నారు. గురువారం స్థానిక కెవిఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల సైన్స్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. నూతన విద్యా విధానం, తరగతి కేంద్ర మూల్యాంకనం గురించి, ప్రశ్నల రకాల గురించి రిసోర్స్ పర్సన్ ముక్కా సత్యనారాయణ వివరించారు. సైన్స్ ప్రాజెక్టులను పాఠశాలకు ఐదుగురు విద్యార్థుల ను ఎంపిక చేసి, ఐదు ప్రాజెక్టులను అప్లోడ్ చేయాలని జె సుధానంద్ తెలిపారు. రాబోయే రోజుల్లో పరీక్ష, ప్రశ్నలు ఎలా ఉండాలో, ఉంటాయో యూట్యూబ్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఛైర్మన్ కె.జలజ, సి ఆర్ పి జొన్నలగడ్డ గోపాల్ మూడు మండలాలకు చెందిన 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేస్తున్న దృశ్యం

క్షతగాత్రుడికి సాయం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇరువురు వ్యక్తులను ప్రథమ చికిత్స చేసి తన వాహనంలో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దగ్గర వుండి వైద్యం చేయించి మానవత్వాన్ని మరోసారి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ చాటుకున్నారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన మూర్తి, అజయ్ లు పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో మొక్కుబడులు తీర్చుకొని తిరిగి బైక్‌పై వారి స్వగ్రామమైన తెనాలికి వెళ్తుండగా నందిగామ బైపాస్ ప్లై ఓవర్ మీద బైక్ అదుపు తప్పి రోడ్డుపై పడి తీవ్ర రక్త గాయాలపాలయ్యారు. అదే సమయంలో జగ్గయ్యపేట నుండి విజయవాడ వెళ్తున్న శ్రీరాం రాజగోపాల్ ప్రమాద ఘటన స్థలానికి వెళ్ళి గాయపడిన వ్యక్తికి తన కారులో ఉన్న కిట్ ద్వారా ప్రథమ చికిత్స చేశారు. అనంతరం ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

ప్రణాళికా బద్ధంగా చదివితే విజయం

ప్రజాశక్తి - మైలవరం : ప్రణాళిక బద్ధంగా చదివితే ఏదైనా సాధించొచ్చని ఎల్బీఆర్ సిఇ కళాశాల చైర్మన్ లక్కిరెడ్డి ప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక ఎల్‌బి ఆర్‌సి కళాశాలలో గురువారం నూతన విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. లక్కిరెడ్డి ప్రసాద్‌రెడ్డి మాతమూర్తి సరస్వతి పేరున కళాశాలలో ప్రతి విభాగంలో మొదటి స్థానంలో ఉత్తీర్ణులైన 50 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్విఆర్ సీఏ ట్రస్టీలు జి సత్యనారాయణ రెడ్డి, కే.వెంకటరామిరెడ్డి, సాంబశివరావు, వివిధ విభాగాల అధిపతులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


రాజకీయ పార్టీలు ఓటర్ల జాబితాను పరిశీలించాలి

- కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో జరుగుతున్న ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియలోని జాబితాను అన్ని రాజకీయ పార్టీలు విధిగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు రాజకీయ పార్టీ నాయకులను కోరారు. గురువారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లాలోని ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియ దాదాపుగా పూర్తి కావలసి వచ్చిందని, సంబంధిత అధికారులు ఇంటింటికి తిరిగి ఆన్లైన్ లో బిఎల్ఓ యాప్ ద్వారా వెరిఫై చేసి ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికి ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన 99.73 శాతం పూర్తయిందని, త్వరలో మిగిలిన వెరిఫికేషన్ పూర్తి చేస్తామని తెలిపారు. గతంలో చనిపోయిన వారు, ఒకే వ్యక్తి ఎక్కువ ఓట్లను కలిగి ఉండటం, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి శాశ్వతంగా వలసపోయిన వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ) నిర్వహిస్తున్న ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలనలో ఆయా నియోజకవర్గాల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం అయ్యి, పక్కాగా జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫారం 6, తొలగింపునకు ఫారం 7, మార్పులు చేర్పుల కోసం ఫారం 8 ఇస్తూ ఈ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతోందని, తమ పరిశీలనలో గుర్తించిన సమస్యలను జిల్లా యంత్రాంగం దష్టికి తీసుకురావడం ద్వారా పొరపాట్లను సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, బిజెపి,కాంగ్రెస్,సిపిఎం, బి ఎస్ పి,వైసిపి,టిడిపి, పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



వెండి పళ్లెం బహూకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద శ్రావణ మాస పౌర్ణమి సందర్భంగా చండీ హెూమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి దంపతులు, పామర్తి వెంకటస్వామి దంపతులు, కొమ్మనబోయిన రవిశంకర్ దంపతులు, వల్లూరి వెంకటరావు, బాడిగ లీల సౌజన్య దంపతులు హెూమం లో పాల్గొన్నారు. గుడివాడకు చెందిన జి వెంకట కష్ణ కిషోర్ అమ్మవారికి 925 గ్రాములు విలువైన వెండి తాంబూలపు పళ్లెం ను ఆలయ ఛైర్మన్ కు, కార్యనిర్వహణాధికారికి గురువారం బహుకరించినట్లు తెలిపారు. రేపు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి అమ్మవారి సన్నిధిలో సామూహిక శ్రావణ సౌభాగ్య వరలక్ష్మి వ్రత మహెూత్సవములు జరుగుతాయని తెలిపారు.

చివరి భూములకు సాగు నీరందించాలి



పంటలు పరిశీలించి మాట్లాడుతున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమలోని కోడూరు నాగాయలంక కాలువ చివరి భూముల వరకు సాగునీరు అందించాలని జనసేన అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జనసేన బందం అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని బంధలాయ చెరువు గ్రామ సమీపంలోని ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వర్షాలు బాగా పడుతున్నాయి కాలువ చివరి భూముల వరకు సాగునీరు అందిస్తున్నాము అద్భుతంగా ఉందని రైతులు సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వంతుల వారి విధానం కావడంతో గడచిన మూడు రోజుల నుండి కోడూరు వైపు ఉన్న కాలువకు నీరు విడుదల చేయగా నాగాయలకు వైపు ఉన్న కాలువకు నీరు వదలకపోవడంతో వరి నాట్లు వేసిన పొలాల్లో నీళ్ల లేక పగుళ్ల ఏర్పడి పంట ఎండిపోతుందని తెలిపారు. దీనితో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉంటే ఎమ్మెల్యే మాత్రం సుభిక్షంగా ఉందంటూ చెప్పటం ఆస్యాస్పదంగా ఉందన్నారు. కోడూరు దిగువన ఉన్న16,17,18 నెంబర్ల కాలువలకు సాగునీరు అందకపోవడంతో 4000 ఎకరాల వరకు కంట వేసే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కటికల వసంత్ కుమార్, గుడివాక రామాంజనేయులు, అడపా ప్రభాకర్, కమ్మిలి సాయి భార్గవ, ఎర్రంశెట్టి సుబ్బారావు, గౌస్ కాటమ రాజేష్, ఫరీద్, ఆకుశెట్టి రవి, పాల్గొన్నారు

రిలయన్స్ ట్రెండ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడలో నూతనంగా ఏర్పాటు చేసిన రిలయన్స్ ట్రెండ్స్‌ను గురువారం మాజీ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా యలవర్తి మాట్లాడుతూ ఆంధ్ర, ఒరిస్సా రెండు రాష్ట్రాలలో కలిపి మొత్తం 64 షోరూమ్‌లు ఉండగా 65వ షోరూం గుడివాడ పట్టణంలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్వాఫీడ్స్ కోగంటి ఆంజనేయులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వసంతవాడ పెద దుర్గారావు, శొంఠి రామకష్ణ, నాయకులు యలవర్తి రాము, మూడెడ్ల రామారావు, అల్లాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'యువగళం'కు మద్దతుగా పాదయాత్ర

ప్రజాశక్తి - గుడివాడ : జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు అన్నారు. గురువారంనారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా 200 రోజులు 15 జిల్లాలు, 77 నియోజకవర్గాలలో 2709 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి ఆధ్వర్యంలో నాగవరప్పాడు నుండి ఎన్‌టిఆర్ స్టేడియం వరకు సంఘీభావ పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా నాయకురాలు సాయిన పుష్పావతితో కలసి వారు మాట్లాడుతూ దగాపడ్డ యువత, మాయమాటలు నమ్మి మోసపోయిన ప్రజలకు నేనున్నా అనే భరోసా ఇచ్చేనందుకు యువతేజం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రభంజనంలా సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి షేక్ ముజాహిద్, సర్పంచ్ కాకరాల సుభాష్‌చంద్రబోసు(సురేష్), టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు గోవాడ శివా, మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు మజ్జాడ నాగరాజు, ముళ్లపూడి రమేష్, షేక్ సర్కార్, జానీ షరీఫ్, మాదాల సునీత తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినప్పటికీ విజయవంతంగా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజుకు పూర్తి చేసుకున్నారని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు.యువ గళం పాదయాత్ర 200 రోజుకు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ రావు ల ఆధ్వర్యంలో గురువారం నగరంలోని 28 డివిజన్ అమత పురం నుండి 5 కిలోమీటర్ల యువ గళం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను లోకేశ్ గారు వెలుగులోకి తెస్తున్నారన్నారు. దొంగల పార్టీ వైసీపీ పాలన అంతా దోపిడీ మయం, ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నిలువునా దోచేశారని ఆరోపించారు. ఓటమి భయంతో ఉన్న ఆ పార్టీ నాయకులు ఎన్నికల్లో గెలిచేందుకు దొంగ ఓట్లు సష్టించి, తెలుగుదేశం సానుభూతి పారుల ఓట్లు తొలగిస్తున్నారన్నారు. ప్రజల అండదండలు, వారి దీవెనలతో ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో తిరిగి అధికారం రావడం ఖాయం అని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తయునా సందర్భంగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఘంటసాలపాలెం నుంచి ఘంటసాల వరకూ సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఘంటసాలలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేయకుండా భావ ప్రకటన స్వేచ్ఛ హరించారన్నారు. సామాన్యులు మాట్లాడితే సంక్షేమ పథకాలు తీసేస్తామని, టీడీపీ నాయకులు మాట్లాడితే హౌస్ అరెస్ట్ అని భయపెట్టి పాలన సాగించాలనే ఆలోచనతో జగన్ పాలన సాగిందన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ఆశీర్వదించి టీడీపీకి అధికారం ఇస్తే అంబేద్కర్ రాజ్యాంగం సమున్నతంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండలి వెంకట్రావు (రాజా), తుమ్మల చౌదరి బాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, వేమూరి సాయి వెంకటరమణ, అయినపూడి భాను ప్రకాష్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



గుడివాడలో...



మచిలీపట్నంలో...



ఘంటసాలలో...

నిందితుడికి జైలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం బిబి గూడెం గ్రామంలో 2001 సంవత్సరంలో తోటకూర ఆంజనేయులు ఇంట్లో చోరీ జరిగింది. 50 వేల నగదు బంగారు ఉంగరాలు పోయాయి. అప్పట్లో పాత దొంగ అయిన జంగారెడ్డిగూడెం కు చెందిన అబ్బు దాసరి బాలు ప్రసాద్ ఈ చోరీకి పాల్పడ్డాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. అతన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచ్చారు. అతనికి రిమాండ్ విధించారు. ఆ తర్వాత కేసు దర్యాప్తు జరుగుతోంది. గురువారం జరిగిన కేసు విచారణలో పై కేసులో ముద్దాయి పై నేరం ఋజువు అయినందున 12వ యం యం కోర్ట్ , గన్నవరం న్యాయమూర్తి అబ్బాయికి సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు 5000 రూ. జరిమానా విధించారు. జరిమానా చెల్లించనచో అదనంగా 1నెల జైలు శిక్ష అనుభవించాలని న్యాయస్థానం తీర్పు చెప్పారు. గన్నవరం పోలీసులు సాక్ష్యులను కోర్ట్ నందు ప్రవేశపెట్టగా,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్న వాదనలు వినిపించారు.

నవరత్నాలతో పేదలకు మేలు : ఎంఎల్ఎ



ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని నవరత్నాల ద్వారా పేదలకు మేలు చేస్తుందని పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని కష్ణాపురం గౌడ పాలెంలో గడపగడప కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి కరపత్రాలు అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడపాలెం అభివద్ధి కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజ్యలక్ష్మి, ఎండిఒ విఠల్‌పాల్, కష్ణాపురం సర్పంచ్ వీరంకి బలుసులమ్మ, మండల సచివాలయం కన్వీనర్ జగన్, మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు యార్లగడ్డ శివ, బండ్లపల్లి శ్యామ్, మండల వైసిపి మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, మంటాడ ఎంపీటీసీ నేరుగా జ్యోతి, వైయస్సార్ పార్టీ నాయకులు బుజ్జి, పెనుమత్స రమేష్, అగ్నిపర్ కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, హౌసింగ్ ఎఇ భవాని ప్రసాద్, కష్ణాపురం గ్రామ కార్యదర్శి మండవ విద్యాధర్, స్థానిక ఏఎన్ఎం సుమలత, ఆశా కార్యకర్తలు కోమలి, మహాలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో 2023 – 24 విద్యా సంవత్సరమునకు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సు లో చేరిన విద్యార్థినీ విద్యార్థులకు జీరో సెమిస్టర్ తరగతులు గురువారం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ తెలిపారు. స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం (విద్యార్థి ప్రేరణ కార్యక్రమం) పేరిట వారం రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆయన అన్నారు. వివిధ విభిన్న ప్రాంతాల విద్యార్థుల ఆలోచనా విధానాలను ఏకీకతం చేయడమే ఎస్.ఐ.పి. – 23 లక్ష్యమనీ, తదనుగుణంగా ఈ వారం రోజులు విద్యార్థి దశలో ప్రాముఖ్యత వహించే వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, యాంత్రిక జీవితంలో ప్రాచీన సంస్కత భాష సౌందర్యం, సామాజిక ఇతి వత్తాలతో కూడిన లఘు చిత్రాల ఆవశ్యకత మరియు అవగాహన, భౌతికారోగ్యానికి యోగ మరియు మానవతా విలువలు, సేంద్రియ వ్యవసాయము దాని ప్రాముఖ్యత, విషయం పట్ల ఆలోచన విధానములు ఆవిష్కరణలు, జండర్ సున్నితత్వం మరియు చిరుదివ్వెలు వంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించుటకు సంకల్పించి, ఆయా రంగాల్లో ప్రముఖ వ్యక్తులను వక్తలుగా ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు, డైరెక్టర్ బి. కరుణ కుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

జెవివి బలోపేతం కావాలి

ప్రజాశక్తి - తిరువూరు : శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివద్ధి చెందిన ఆధునిక కాలంలో కూడా రోజురోజుకు మూఢ నమ్మకాలు పెరుగుతున్న నేపథ్యంలో జన విజ్ఞాన వేదిక వంటి సైన్స్ ప్రచార సంస్థలు బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ వల్లభనేని రవీంద్ర అన్నారు. బుధవారం రాత్రి స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జెవివి తిరువూరు మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ జెవివి మూఢ నమ్మకాల నియంత్రణ కోసమే గాకుండా, విద్య,వైద్యం, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తుందని వివరించారు.

జెవివి నూతన కార్యవర్గం ఎన్నిక


జెవివి మండల అధ్యక్షుడిగా ఎం.సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా డి. సుదర్శన్, గౌరవాధ్యక్షులుగా ఆర్.నా గేంద్ర బాబు, కె.నరసింహారావు, బిజె.సుందరరావు, పి.శీనయ్య, కోశాధికారిగా ఎస్ డి.సుభానీ, సమతా కన్వీనర్‌గా ఎస్.ఉషారాణి, మరో పది మంది మండల కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో జెవివి చెకుముకి కన్వీనర్ ఎం.హరికష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్, జెవివి ప్రతిని ధులు ఎం. రాంప్రదీప్, పాపారావు, శోభన్ బాబు, హరీ ష్, ఆంజనేయులు శేషగిరి, లీలా ప్రసన్న, లీల, సైదులు, నాగేశ్వరరావు,నాగేంద్ర ప్రసాద్, శరత్ బాబు, రామదా సు,జగన్మోహన్ రావు,రవి పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం జరగనివ్వం : సామినేని


క్లీనింగ్ పనులు ప్రారంభిస్తున్న సామినేని

ప్రజాశక్తి - వత్సవాయి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రైతు రాజ్యంలో రైతులకు ఏనాడు అన్యాయం జరగదని వారి సంక్షేమం కొరకు దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతన్నల కోసం అనేకమైన పథకాలను అభివద్ధి కార్యక్రమాలను చేపట్టామని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. వత్సవాయి మండలం నందిగామ బ్రాంచ్ కెనాల్ చిల్లకల్లు – మక్కపేట కెనాల్ వద్ద, పెనుగంచిప్రోలు మేజర్ చిట్యాల మైనర్ గోపినేనిపాలెం కెనాల్ వద్ద పుడికితీత పనులు మరియు జంగిల్ క్లీనింగ్ పనులను గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.నందిగామ బ్రాంచ్ కెనాలపై సుమారు నాలుగు కిలోమీటర్లు మేర 5.50 లక్షల రూపాయలతో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టామన్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని కాలువలను అభివద్ధి చేస్తామని అన్నారు. మునేటి ఆయకట్టు కింద ఉన్న రైతులు ధైర్యంగా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంపిపి కొలుసు రమాదేవి, జడ్పిటిసి యేసుపోగు దేవమణి, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటీ అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకటరెడ్డి, డిసి మాజీ ఉపాధ్యక్షులు గుంటుపల్లి వాసు, ఈఈ సంతోష్, డిఈ రాంబాబు పాల్గొన్నారు.

గాంధీ సెంటర్లో విగ్రహాల ఏర్పాటు


గాంధీ సెంటర్‌లో విగ్రహాలు ఏర్పాటు చేసిన దశ్యం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ గాంధీ సెంటర్లో పురపాలక సంఘం అధికారులు గురు వారం తెల్లవారు జామున విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా రెండు క్రేన్‌లో ద్వారా విగ్రహాలను ప్రభుత్వ ఆసుపత్రికి గాంధీ సెంటర్ వైపు ఏర్పాటు చేశారు. ప్రత్యేక వేదికపై పాత విగ్రహాలనే ఏర్పాటు చేశారు. గతంలో ఇక్కడ విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో అక్కడ విగ్రహాలు ఏర్పాటుకు అన్ని అనుమతులు తీసుకోని ఈ విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. కాగా గాంధీ సెంటర్లో గతంలో తొలగించిన విగ్రహాలలో కొన్నింటిని మాత్రమే ఏర్పాటు చేశారు. మిగిలున్న విగ్రహాలు కొద్దిపాటి మరమ్మతులు చేసి వాటిని కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.


వన్‌టౌన్‌లో...


సింగ్‌నగర్‌లో...


విజయవాడ పటమటలో....

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలని సమరభేరి

విజయవాడ : పెట్రోలు, డీజిల్‌పై సెస్సులు, పన్నుల రూపంలో 26లక్షల కోట్ల రూపాయలు దండుకున్న కేంద్రం, వంట గ్యాస్‌పై పెంచిన ధర పూర్తిగా తగ్గించాలి. రూ.400కే సిలిండర్ అందరికీ అందించాలి. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌పై టాక్స్ లను తగ్గించాలి, రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి. స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలి, ధరలు, పన్నుల పెంపుతో కార్మికుల, పేదల శ్రమశక్తిని దోచుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలఅంటూ సిపిఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమరభేరి, విజయవాడలో పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని నిరసిస్తూ గూడ్స్ ఆటోను తాళ్లతో లాగి నిరసన తెలిపిన ముఠా కార్మికులు, సిపిఎం నేతలు, సెప్టెంబర్ 4వ తేదీన విజయవాడ గాంధీ నగర్ లోని మండల కార్యాలయం, పౌర సరఫరాల కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన, నేడు విజయవాడ గవర్నర్ పేటలోని అలీ బేగ్ వీధిలో ముఠా కార్మికులు భారాలు, ధరల, పెరుగుదలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల, పేదల శ్రమను దోచుకుంటున్నాయన్నారు. ప్రభుత్వాల విధానాల వలన ధరలు, పన్నులు పెరుగుతున్నాయని అన్నారు. కార్మికుల నిజ వేతనాలు, ఆదాయాలు పడిపోతున్నాయని, వేతనాలు, కూలి పెరుగుదల స్వల్పం, ధరల భారం అత్యధికం శ్రమజీవులను ప్రభుత్వం పీల్చిపిప్పి చేస్తుందని, బియ్యం, పాల ఉత్పత్తులు, మందులు, నిత్యవసర వస్తువులు, బిస్కెట్లు, పెన్సిళ్ల మొదలుకొని అన్ని రకాల వస్తువుల పైన కేంద్రం జీఎస్టీ భారం మోపుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావుతో పాటు కార్మిక నేతలు ఎంవి.సుధాకర్, కే.దుర్గారావు, ఎం.సీతారాములు, బ్రహ్మయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ అర్బన్ : సిపిఎం తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో పటమట మీ సేవా కేంద్రం వద్ద గురువారం సిపిఎం సమరభేరీలో భాగంగా నిరసన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్ సురేష్‌కి వినతిపత్రం అందచేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శివర్గ సభ్యులు పి. కష్ణ, కోటబాబు, నగర నాయకులు గురుమూర్తి, వరప్రసాద్, మురహరి, టి, చంద్రశేఖర్, శాంతి, జి.కె.ప్రసాద్, వి.బి. రాజు పాల్గొన్నారు.

విజయవాడ : కృష్ణలంక 22వ డివిజన్‌లో సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేయాలని సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు సిపిఎం నాయకులు టి తాండవకృష్ణ, కె లక్ష్మణరావు, వాజ శ్రీనివాసరావు, కె ఆనంద్, ఎస్‌కె రిజ్వాన్, కె శ్రీనివాసరావు, బత్తుల ఉమా మహేశ్వరరావు, గోక సూర్యనారాయణ పాల్గొన్నారు.

జి.కొండూరు : జి.కొండూరు గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, పి.సాంబశివరావు, ఐ.శ్రీనివాసరావు, బాలకష్ణ ప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు.

విస్సన్నపేట : విస్సన్నపేట మండలం తాతకుంటల గ్రామం గౌరవంపాలెం వాల్‌పోస్టర్ రిలీజ్ చేసి అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, విస్సన్నపేట టౌన్ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం మండల కమిటీ సభ్యులు గద్దల రామకష్ణ గౌరంపాలెం పార్టీ సభ్యులు కోలేటి రమేష్ చాపల మడుగు సంజీవరావు రమేష్ జేమ్స్ మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి : సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు మండల సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బి.రాము పాల్గొన్నారు

మైలవరం : సమర భేరిని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయం నుండి మైలవరం పురవీధుల్లో కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్ బాబు, నాయకులు సిహెచ్ సుధాకర్, సందీ పాము ఇసాక్, పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు : సమరభేరి వాల్ పోస్టర్స్‌ను మండల కేంద్రంలో గురువారం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వల్లభదాసు గురవయ్య, సిఐటియు కార్యదర్శి దారా నాగేశ్వరావు, పొడుగు గోపయ్య, పెద్దినేని కొండలు, జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

వీరులపాడు : వీరులపాడు మండలంలో వీరులపాడు, దొడ్డ దేవరపాడు, అల్లూరు గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజల వద్దకు ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేశారు. కరపత్రాలను చదివి గ్రూపు మీటింగ్ ల ద్వారా క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్, సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి వీరులపాడు గ్రామ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ : సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరిలో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలోని 34, 35 డివిజన్ల పరిధిలోని కేదారేశ్వరిపేట ప్రాంతాల్లో బుధవారం రాత్రి సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో పార్టీ పశ్చిమ కమిటీ కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ పార్టీ కార్యదర్శి పి. కోటేశ్వరరావు, నాయకులు రోశయ్య, డాక్టర్ వామక్షరావు, పి.శ్రీను, హనుమంతరావు, నారాయణ పాల్గొన్నారు.

తిరువూరు : మండలంలోని 13, 19వ వార్డుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలోనూ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఏ. రవి, ఎస్వీ భద్రం, చప్పిడి సురేష్ పాల్గొన్నారు.

సింగ్‌నగర్ : వాటర్ ట్యాంక్ ఏరియా. మోటూరి హనుమంతరావు కళ్యాణ మండపం ఏరియా. తుపాకుల రామకష్ణ పార్క్ ఏరియా, పోలమ్మతల్లి గుడి పార్క్ ప్రాంతం, మసీదు, అయిత రాములు మున్సిపల్ స్కూల్ రోడ్లో ఇంటింటికీ కరపత్రాలు పంచారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ బాబురావు గారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంటర్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, సిపిఎం నగర నాయకులు చింతల శ్రీనివాస్ నాయకులు పి.సాంబ రెడ్డి .వి.మహేష్. లీలాసాగర్. పి.సూరిబాబు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ, సంతకాల సేకరణ, సమరభేరీకి సంబంధించి గోడ ప్రతుల ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల కార్యదర్శి సోమోజు నాగమణి, పట్టణ శాఖ కార్యదర్శి, న్యాయవాది దాసరి నాగేశ్వరరావు, రాంప్రసాద్ రావేళ్ళ శేషు, దంతాల వెంకటేశ్వర్లు, కోట కష్ణ, ఎస్ రామనాథం తదితరులు పాల్గొన్నారు.

నందిగామ : మండలంలోని రైతు పేటలో సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం కార్యదర్య కె.గోపాల్ కమిటీ సభ్యులు వి.రవిశేఖర్., జి.గోపినాయుక్ , బాలస్వామి ఇమ్మానేలు రవి తదితరులు పాల్గొన్నారు.


మైలవరంలో...


నందిగామలో...


విజయవాడ 22వ డివిజన్‌లో...


జగ్గయ్యపేటలో...


విస్సన్నపేటలో...


జి.కొండూరులో...



తిరువూరులో...

ధరలు అదుపు చేయలేని

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగాలి

- సిపిఎం సమరభేరిలో నాయకులు



మచిలీపట్నంలో సమరభేరి వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు



చల్లపల్లిలో సమరభేరి వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం



చల్లపల్లిలో..



ఉయ్యూరులో...



ఉంగుటూరులో...

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ బరాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార ఉద్యమం గురువారం బుద్దవరం, దావాజీ గూడెం, అల్లాపురం గ్రామాల్లో జరిగింది. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కరెంటు ద్వారాలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల విద్యుత్ వారాలు పెరిగిపోయి ప్రజల ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ధరల పరిస్థితి ఆ విధంగానే ఉందన్నారు. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించకపోతే భవిష్యత్తు ఉండదన్నారు.ప్రజలంతా పోరాటాల్లోకి రావలసిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ నాలుగో తేదీన మండల రెవెన్యూ కార్యాలయం వద్ద జరిగే ధర్నాల్లో ప్రజలు పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే.వెంకటేశ్వరరావు మల్లంపల్లి ఆంజనేయులు, మేరా ఖాన్, మరియదాసు, అవుటపల్లి సాంబయ్య, తాతబ్బాయి, ఏసుదాసు పాల్గొన్నారు.**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** కేంద్రంలో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అధిక ధరలను అదుపు చేయాలని సరసమైన ధరలకు నిత్యవసర సరుకులు అందించాలని సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం కార్యాలయంలో నగర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఇంటింటికి సిపిఎం ప్రచార బేరి కార్యక్రమం ను జయప్రదం చేయాలని కోరుతూ సమర భేరి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ రోజు రోజుకీ నిత్యవసర సరుకుల ధరలు హద్దు అదుపు లేకుండా ఆకాశానంటు తున్నాయని, పేద మధ్యతరగతి ప్రజానీకం ధరల కోరల్లో చిక్కిపోతున్నారని, యుపిఏ హాయంలో 450 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ రేటు ను మోడీ ప్రభుత్వం 12 వందల రూపాయలు కి పెంచి పేదల నడ్డి విరుస్తున్నారన్నారు. ఉప్పులు పప్పుదినుసులు నెలనెలా అనేక రెట్లు పెరుగుతున్నాయని ధరలను అదుపు చేయని కేంద్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం, జిల్లా కమిటీ సభ్యులు సి.హెచ్ రాజేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మేము అధికారంలోకొస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఉద్యోగాలు ఇవ్వకపోగా ఒక కోటి 50 లక్షల మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయాల చేశారని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వామపక్షాల కృషి వలన సాధిస్తే ఈ పథకానికి నిధులు క్రమేపి తగ్గించి ఎత్తివేయ లని ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకా నికి 30 వేల కోట్లు బడ్జెట్లో నిధులు తగ్గించడం జరిగిందన్నారు. అలాగే ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు దేవుని దయ, ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తానని, విద్యుత్తు ఛార్జీలు పెంచబోనని హామీ ఇచ్చారని కానీ అధికారం లోకి వచ్చి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇచ్చిన హామీలు గాలికి వదిలి ఈ నాలుగు సంవత్సరాలలో ఏడుసార్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై వేల కోట్ల రూపాయల భారం వేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కమిటీ సభ్యులు ఎం డి యునస్, ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి ఎన్ .స్ నారాయణ, రైతు సంఘం నాయకులు ఈడే రామారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ సెప్టెంబర్ 4వ తేదీ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ధర్నాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని లక్ష్మీపురంలో బుధవారం సిపిఎం పార్టీ కార్యకర్తలు సమరభేరి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల కమిటీ సభ్యుడు మహమ్మద్ కరీముల్లా మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలోనూ, అధిక ధరలు అరికట్టడంలోనూ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. దేశంలో యువత ఉద్యోగముల యొక్క ఉపాధి కరువై రోడ్లపై తిరుగుతుంటే మోడీ మాత్రం విదేశాల్లో విహరిస్తున్నారని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సమస్యలను గాలికి వదిలి మోడీకి భజన చేస్తున్నారని నీ విమర్శించారు. సెప్టెంబర్ 4వ తేదీన మండల కేంద్రంలో జరిగే ధర్నాకు ప్రాంత ప్రజలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గోళ్ళ సాంబశివరావు, పాము నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లో సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు , సిపిఎం పార్టీ కార్యకర్తలు సమరభేరి కరపత్రాలు పంపిణీ చేశారు. మహమ్మద్ కరిముల్లా, కష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ బస్టాండ్ పాయింటు కార్యదర్శి వాసన వీరబాబు కోశాధికారి నెరుసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - ఉయ్యూరు :** ప్రజల్ని పీడిస్తున్న అధిక ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం సీనియర్ నాయకులు అనే సుబ్బారావు అన్నారు. గురువారం ఉయ్యూరు మండలం కలపాముల గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూఇంటింటి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విధానాలు ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్నం కార్యదర్శి బి రాజేష్, కలపాముల గ్రామ నాయకులు బొడ్డు జానకోటయ్య, మందా అంజయ్య, తంగిరాల దేవదానం, జి. బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు .**ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఉంగుటూరు మండలం నందమూ రూగ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అదేవిధంగా ప్రజలపై మోపుతున్న అధిక భారాలను తగ్గించాలని కోరుతూ ఇంటింటికి కరపత్రాలు పంచారు. సిపిఎం మండల కార్యదర్శి అజ్జీర్ వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి కాపవరపూ వెంకటేశ్వరరావు, బొకినాల దానియేలు, అనగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



రేపు జనసేన సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రతి అడుగు ప్రజాక్షేమం కోసమే వేస్తారని ప్రతి కార్యకర్త తోటి వారికి సాయపడాలన్న అత్యున్నత లక్ష్యంతో ప్రయాణం సాగిస్తారని మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకష్ణ అన్నారు. ఈ సందర్భంగా బండి రామకష్ణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 2వ తేదీన మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో జనసైనికుల సహకారంతో ఆపదలో ఉన్న పేదవారికి ఆర్థిక సహాయం, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, వద్ధాశ్రమంలో వద్దులకు మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, కార్మిక కర్షక రైతు సోదరులకు, భవన నిర్మాణ కార్మికులకు పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా ఆర్థిక చేయూత పలు సామాజిక సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు బండి రామకష్ణ తెలిపారు.జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ ఆధ్వర్యంలో జరిగే వివిధ సేవా కార్యక్రమాలకు మండల,పట్టణ,రాష్ట్ర, జిల్లా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు వీర మహిళలు, జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాజకీయం అంటే ప్రేమకు సేవకు ప్రతిరూపమని తెలియజేసేలా పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని తమ వంతు సహాయ సహకారాలు అందించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని గడ్డంరాజు పిలుపునిచ్చారు.

వెబ్ సైట్‌లో మెరిట్ జాబితా : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, నోటిఫికేషన్ నెం.23/2021 నందు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్-కం- కంప్యూటర్ అసిస్టెంట్ పోస్ట్ కొరకు మెయిన్స్ రాసిన ఉమ్మడి కష్ణా జిల్లా అభ్యర్థుల మెరిట్ జాబితా వెబ్ సైట్ లో పొందుపరిచామని జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 1:2 చొప్పున సిద్ధం చేసిన అభ్యర్థుల జాబితా ను జిల్లా వెబ్ సైట్ ఏఏఏ.ఱఅఱ....ఱఅ నందు ప్రచురించి సదరు 1:2 జాబితా అభ్యర్థులకు ఆగస్టు 6 తేదీన కష్ణా యూనివర్సిటీ, మచిలీపట్టణం నందు సిపిటి పరీక్ష నిర్వహించబడిన విషయం తెలిసిందేనన్నారు. సదరు 1:2 జాబితా సిపిటి పరీక్ష ఫలితాలను www.krishna.ap.gov.in వెబ్‌సైట్ లో పెట్టామని, అభ్యర్థులు పరిశీలించుకోవాలని సూచించారు.

ఫాతిమా మాత మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : ఉంగుటూరు మండలం, పెదావుటపల్లి గ్రామములోని, జోసఫ్ తంబి పుణ్యక్షేత్రమునందు గల విచారణలో ప్రతీ సంవత్సరం జరిగే ఫాతిమా మాత మహోత్సవాలు బుధవారం రాత్రి ఘనముగా ప్రారంభం అయ్యాయి. తొమ్మిదిరోజుల నవదిన ప్రార్థనలతో ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. మొదటి రోజున, రెవ. ఫాదర్ విజయ రాజు భావన, విజయవాడ మేత్రాసన పాస్టరల్ సెంటర్ డైరక్టర్ దివ్యపూజా బలిని సమర్పించి, దేవుని కరుణ, మరియమాత దయను గురించి సందేశం ఇచ్చారు. మనందరం కూడా దయ కలిగి, ఒకరికి ఒకరం సహాయం చేసుకోవాలని సూచించారు. తదనంతరం, ఫాతిమా మాత పతాకావిష్కరణ దేవాలయ ప్రాంగణములో ఆవిష్కరించి ప్రార్థనలు చేశారు. ఈ వేడుకలో, విచారణ గురువు ఫా. అభిలాష్ గోప్, పుణ్యక్షేత్ర రెక్టర్ ఫా. జోసఫ్ పాలడుగు, మరియు ఫా. ప్రవీణ్ గోప్, ఫా. కిషోర్, ఫా. జయప్రసాద్, ఫా. రవి పాల్గొన్నారు. అలాగే విచారణ పెద్దలు, మరియదల సభ్యులు, యువతీ యువకులు, కన్యాస్త్రీలు, ఉపదేశులు, అనేకమంది క్రైస్తవ విశ్వాసులు పాల్గొని, ప్రత్యేక ఉద్దేశం కొరకు ప్రార్థనలు చేశారు.

పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జలజీవన మిషన్ కింద మండలంలోని అంగలూరు గ్రామంలో 25 లక్షల రూపాయలతో నూతనంగా పైపులైను ఏర్పాటు చేయుటకు గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి నట్లు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీరు కోసం పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడేపల్లి రవికుమార్, ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్ , కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దుగ్గిరాల శేషబాబు ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్. ఎఇ,డిఇ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గ గ్రామస్తులు పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రత సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-ఉయ్యూరు : వక్షో రక్షతి రక్షిత అని ప్రాణ వాయువునందించే వక్షాలను రక్షిస్తే అవి సమాజాన్ని రక్షిస్తాయని పచ్చదనం పరిశుభ్రత సామాజిక బాధ్యతగా గుర్తెరిగాలని లయన్స్ క్లబ్ జిల్లా ట్రెజరర్ నూకల సాంబశివరావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వక్షో రక్షా బంధన్ నిర్వహించి వక్షాల వల్ల సమాజానికి ఉపయోగాలు, వాతావరణ సమతు ల్యతను తెలియజేస్తూ వక్షాలకు రక్షాబంధన్ చేసి పచ్చదనం పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేస అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మామిడి మొక్కలు పంపిణీచేసి పుల్లేరు కాల్వ కట్ట వెంబడి మొక్కలు నాటారు. పచ్చదనం పరిశుభ్రతపై క్లబ్ నిర్వహించిన పోస ర్లను సాంబశివరావు, క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఇతర సభ్యులతో కలసి ఆవిష్కరించారు. సమాజసేవలో ముందుండే లయన్స్ క్లబ్ పచ్చదనం పరిరక్షణ తొలి అంశముగా అత్యంత ప్రాధాన్యత నిస్తుందని ఇస్మాయిల్, జోనల్ చైర్ పర్సన్ ఎస్.రామసత్యకిషోర్ అన్నారు. ప్రతినెలా మొక్కలు నాటడం, మొక్కలు పంపిణీ చేయడం పచ్చదనం, పరిశు భ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. క్లబ్ సెక్రట రీ నల్ల శ్రీనివాసరావు, ట్రెజరర్ పూర కిషోర్, ప్రతినిధులు నెల్లిరాంబాబు, డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కేసరపల్లిలో డయేరియా

చెంచుల కాలనీలో వైద్యశిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం కేసరపల్లి శివారు చెంచుల కాలనీలో డయేరియా విజృంభిస్తోంది. వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురవుతున్నారు. కలుషిత నీరు, నిల్వ ఉంచిన ఆహారాన్ని తినడం వల్ల ఇప్పటికి 20 నుండి 30 మంది పిల్లలు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు పొందారు. కొంతమంది చికిత్స పొంది తిరిగి ఇళ్లకు వచ్చారు. ప్రస్తుతం విరేచనాలతో బాధపడే వారి సంఖ్య పెరుగుతోంది. ఎవరికి వారు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుని తిరిగి ఇళ్లకు వస్తున్నారని, ఇన్ పేషెంట్లుగా ఎవరూ ఉండటం లేదని వార్డు మెంబర్ అంకమ్మ తెలిపారు. డయేరియా పరిస్థితి తెలుసుకున్న గ్రామ సర్పంచ్ లక్ష్మీ మౌనిక, కార్యదర్శి మల్లి మౌనిక వైద్యులు, సిబ్బందిని రంగంలోకి దించారు. మండల వైద్యాధికారి డాక్టర్ ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు పెట్టి అందరికీ వైద్య పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేస్తున్నారు. పంచాయతీ, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది రంగంలోకి దిగి నీటిని పరీక్షిస్తున్నారు. పంచాయతీ సిబ్బందిని ఇంటింటికీ పంపి ప్రతిఒక్కరూ వారం రోజుల పాటు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి పదార్థాలు మాత్రమే తినాలని, పైపుల ద్వారా వచ్చే నీటిని నేరుగా తాగొద్దని కోరుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రచారం చేయించారు. మినరల్ వాటర్ ప్లాంట్లోని నీటిని తెచ్చుకుని తాగాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు డయేరియా ప్రాథమిక స్థాయిలో ఉందని, ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని డిఎంఅండ్ హెచ్‌ఒ గీతాబాయి, గుడివాడ ఆర్‌డిఒ పద్మావతి పరిశీలించారు. డయేరియా ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లలో మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు మిరప నాగేశ్వరరావు కోరారు. కొంతమంది డ్రైనేజీల్లో కట్టడాలు కట్టడం వల్ల మురుగునీరు పైప్ లైన్లోకి వెళ్లి కలుషితం అవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారని చెప్పారు. అధికారులు సత్వర చర్యలు తీసుకుని దయేరియా పూర్తిగా వ్యాపించుకోకుండా చూడాలని విన్నవించారు.



వివరాలు తెలుసుకుంటున్న డిఎంహెచ్‌ఒ

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సర్పంచ్ లక్ష్మీ మౌనిక,

డయేరియా ప్రాథమిక లక్షణాలు కనిపిస్తున్న నేపథ్యంలో చెంచులు కాలనీ ఏరియాలో ఉంటున్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. పంపుల్లో వచ్చే నీటిని నేరుగా తాగకుండా వేడి చేసి చల్లార్చి తాగడం మంచిది. పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో నీటిని క్లోరైజేషన్ చేయిస్తున్నాం. డ్రైనేజీల్లో మురుగు నీరు నిలవకుండా చర్యలు చేపట్టాం. దోమల మందు పిచికారి చేయిస్తున్నాం. ప్రాణాపాయం పరిస్థితి ఎవరికీ లేదని, అందరూ ఇబ్బంది లేకుండా ఉన్నారని తెలిపారు. డయేరియా పరవలిందని తెలియడంతో వెంటనే స్పందించి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామని వివరించారు.

ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నాం : డాక్టర్ ఆనంద్‌బాబు

చెంచుల కాలనీ ఏరియాలో ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నాం. డయేరియా ప్రాథమిక లక్షణాలు కొంతమందిలో కనిపించాయని వారికి తగిన చికిత్సలు చేయిస్తున్నామని చెప్పారు. విరోచనాల బారిన పడిన పిల్లలను పరీక్షించి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వారం రోజులపాటు ఆరోగ్య కార్యకర్తలు ఇక్కడే ఉండి మూడు టీములుగా పరిస్థితిని పరీక్షిస్తారని తెలిపారు. ప్రారంభంలోనే రోగులను గుర్తించి చికిత్సలు చేయడం జరుగుతుందని వివరించారు.



కలెక్టర్‌కు మొక్కలను అందజేస్తున్న డాక్టర్ వేణుగోపాలరెడ్డి

సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని, మొక్కలను పెంచి కాలుష్య నివారణలో ప్రజలను భాగస్వామ్యులను చేయడంలో స్వచ్ఛంద సంస్థలు సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ జిల్లా ప్రెసిడెంట్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా స్థానిక మొగల్రాజపురంలో విజిఆర్ డయాబెటిస్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మొక్కల వితరణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. విజిఆర్ డయాబెటిస్ సెంటర్ అధినేత డాక్టర్ కె వేణుగోపాల్‌రెడ్డి ఉచితంగా అందజేసిన వెయ్యి మొక్కలను ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ సమరంకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షిస్తే కాలుష్యాన్ని నివారించే అవకాశం ఉంటుందన్నారు. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాలుష్య నివారణ లక్ష్యంగా ఇప్పటివరకు 40 వేల మొక్కలను పంపిణీ చేసిన్నట్లు ఆయన తెలిపారు. డాక్టర్ జి.సమరం మాట్లాడుతూ విజిఆర్ డయాబెటిస్ ద్వారా అందజేసిన మొక్కలను యూత్ రెడ్‌క్రాస్ సభ్యుల సహకారంతో జాతీయ రహదారులు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఇళ్ల రవి, విజిఆర్ డయాబెటిస్ వైద్యులు కె.తనూజ పాల్గొన్నారు.

మోడల్ కలెక్టరేట్‌గా తీర్చిదిద్దుదాం

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం ఆహ్లాదకర వాతావరణంతో మరింత శోభను తీసుకువచ్చి మోడల్ కలెక్టరేట్ గా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణ అభివద్ధి పై జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్ లు గురువారం కలెక్టరేట్ ఆవరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఢిల్లీరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి కార్యాలయాలు ఇదే ప్రాంగణంలో పరిపాలన కొనసాగించడం వలన నిత్యం అనేకమంది సందర్శకులు, ప్రజలు కార్యాలయానికి వస్తున్నారన్నారు. భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని కలెక్టరేట్ ప్రాంగణంలో నేరేడు, మామిడి, ఉసిరి వంటి ఫలసాయపు వక్షాలతో పాటు టేకు, గానుగ, రావి, బాదం వంటి నీడనిచ్చే చెట్లను పెంచాల్సిన అవసరం ఉందని సంబంధిత మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రాంగణంలో దివ్యాంగులకు, మహిళలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరిచేందుకు ఎలక్షన్ గొడౌన్ కు అవసరమైన మరమ్మత్తులను పూర్తిచేసి ఉపయోగానికి సిద్ధంగా ఉంచాలన్నారు.

పేటియం ద్వారా చెల్లించే అవకాశం

నూతనంగా ప్రవేశపెట్టిన పేటియం మిషన్ పద్ధతి ద్వారా స్త్రీనిధి -మహిళా బ్యాంక్‌కు రుణ వాయిదాలు చెల్లించే విధానాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆయన కార్యాలయంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా విజయవాడ రూరల్ మండలంలో ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పద్దతి అందుబాటులోకి రావడంతో స్వయం సహాయక సంఘా సభ్యులు చెల్లించవలసిన రుణ వాయిదాలను బ్యాంకులకు వెళ్లకుండా పేటియం ద్వారా చెల్లించవచ్చన్నారు.

మొదటిపేజీ తరువాయి

15 మంది విద్యార్థులకు అస్వస్థత

గురికావడంతో వెంటనే స్కూల్ ఎదురుగా ఉన్న ఆసుపత్రిలో చికిత్సను అందించారు.

ఆందోళనలో తల్లిదండ్రులు

నిర్మలా స్కూల్‌లో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారనే విషయం తెలియడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాఠశాల ఆవరణకు చేరుకున్నారు. దీంతో పాఠశాల వద్ద కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. విద్యార్థులను ఎక్కువ సేపు ప్రేయర్‌లో ఉంచిన యాజమాన్యం పట్ల తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇలాగే పాఠశాల యాజమాన్యం చేసిందని విద్యార్థుల పట్ల పాఠశాల యాజమాన్యం సరైన వైఖరి అవలంభించంలేదని పలువురు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిర్మలా స్కూల్‌కు షోకాజ్ నోటీసు - డిఇవో

పాఠశాలలో 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారనే సంఘటన తెలియడంతో వెంటనే పాఠశాలకు చేరుకున్న డిఇవో రేణుక విద్యార్థులకు అందించాల్సిన వైద్య సేవలపై వైద్యాధికారులతో సమన్వయం చేసుకుని సేవలు తక్షణమే అందే విధంగా కృషి చేసినట్లు తెలిపారు. దీనితో విద్యార్థులు అందరూ సురక్షితంగా ఉన్నారని ఎటువంటి ఆరోగ్య సమస్య తలెత్తలేదన్నారు. అయితే విద్యార్థులను ఎక్కువ సేపు ఎండలో ఉంచడం సరైనది కాదని, దీనిపై పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీసు అందిస్తున్నామని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరినట్లు డిఇవో రేణుక తెలిపారు.

సాఫ్ట్‌వేర్ మార్పుతో నిలిచిన రిజిస్ట్రేషన్లు

మార్ట్ గేజ్ తదితర 200 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వల్ల రిజిస్ట్రేషన్లు నిలిపోవడంతో ప్రభుత్వానికి ఒక్క రోజులోనే కోట్లాది రూపాయల రాబడి ఆగిపోయినట్లేనని సంబంధిత అధికారులు వివరిస్తున్నారు. ఈ కొత్త వర్షన్ సాఫ్ట్‌వేర్‌ను అర్థం చేసుకోవాలన్నా, దానిని సక్రమంగా నిర్వహించాలన్నా కొంత సమయం పడుతుందని అంటున్నారు.

నేటి నుండి 20 నిముషాల్లో డాక్యుమెంట్స్

శుక్రవారం నుండి 20 నిమిషాల్లో రిజిస్టర్డ్ డాక్యుమెంట్ పొందవచ్చని రిజిస్ట్రేషన్ శాఖ వర్గాలు అంటున్నాయి. ఆస్తుల దస్తావేజుల రిజిస్ట్రేషన్ ఆన్లైన్ ద్వారా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టనుంది. కొత్త వెర్షనును ప్రభుత్వం నేటి నుంచి అందుబాటులోకి తెస్తున్నప్పటికీ, రిజిస్ట్రేషన్ ప్రక్రియ దశల వారీగా సెప్టెంబరు 15 నాటికి నూరు శాతం అమలయ్యేలా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కసరత్తు చేస్తోంది. ఈ విధానం అమలు ద్వారా భౌతికంగా డాక్యుమెంట్లు లేకుండా ఇ-డాక్యుమెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సులభతరంగా చేసుకునే అవకాశం కలగనుంది. ఐజీఆర్‌ఎస్ వెబ్‌సైట్ ద్వారా కొనుగోలుదారులు రిజిస్ట్రేషన్‌ను సులువుగా పూర్తి చేసుకోవచ్చు.

స్థానికులకు ఉద్యోగాలు

అవకాశం ఉందని, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా క్షేత్రస్థాయిలో సందర్శనలు చేపట్టి సమగ్ర నివేదికను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మండల స్థాయిలో ఎమ్మార్వో అధ్యక్షతన ఈ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఆయా మండలాల్లో ఎన్ని పరిశ్రమలు, ఫ్యాక్టరీలు ఉన్నాయి, 75 శాతం అమలు అవుతుందా లేదా అనే అంశాలను పరిశీలించి నివేదికను రూపొందించనున్నారు. మూడు వారాల్లోగా మండలాల వారీగా నివేదికలు తయారు చేసే విధంగా ఎమ్మార్వోలకు ఆదేశాలు జారీ చేయనున్నారు. ఆ మేరకు జిల్లా ఉపాధిక కల్పన శాఖ అధికారులు కలెక్టర్ ఆదేశాలతో కూడిన లెటర్‌లు కూడా తయారు చేశారు. త్వరలో వీటిని జిల్లాలోని ఎమ్మార్వోలకు పంపనున్నారు. ఆయా మండలాల నుంచి వచ్చిన నివేదికను క్రోడీకరించి జిల్లాకు సంబంధించిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

2019లో చట్టం

రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీలు, పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు రిజర్వు చేయాలని ఇది వరకు ప్రభుత్వం నిర్ణయించింది. అందులో పరిశ్రమలు, ఫ్యాక్టరీల అభివృద్ధికి భూమిని ఇచ్చిన వారితో పాటు స్థానికులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించారు. ఆ మేరకు రూపొందించిన చట్టానికి అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది. అనంతరం దీని అమలు నిమిత్తం 14 అక్టోబరు 2019న జీఓ నెంబరు 21ను జారీ చేశారు. అయితే దీనిని పటిష్టంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నెలలో కలెక్టర్లకు సూచించారు. క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి ప్రతి ఆరు మాసాలకు ఒకసారి సిఎంఓకు నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది.

పారదర్శకంగా ఓటర్ల జాబితా

హోదాలో జిల్లా ఎన్నికల అధికారి కనీసం 100 ఓట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి ర్యాండమ్ చెక్ చేయాలని ఎన్నికల సంఘం సూచించిందన్నారు. ఈ నెల 7వ తేదీలోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి 8వ తేదిన ఎన్నికల సంఘానికి నివేదికను సమర్పిస్తామన్నారు. ఇప్పటి వరకు డోర్ టు డోర్ పరిశీలనలో ఓటర్ల పరిశీలన సంతృప్తికరంగా ఉందన్నారు. బూత్ లెవల్ అధికారికి ఓటర్లు సరైన సమాచారం ఇచ్చి సహకరించపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయభాస్కర్‌రావు, సహాయ రిటర్నింగ్ అధికారి డి.వెంకటలక్ష్మి, ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ అబ్దుల్ దరియా, సీనియర్ అసిస్టెంట్ ఎం.రాజేంద్రప్రసాద్ సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల డిప్యూటి తహాశీల్దార్ ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధిలో బ్యాంకింగ్ కీలకం : కలెక్టర్



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఏ ప్రాంతమైనా అభివద్ధి చెందాలంటే బ్యాంకింగ్ వ్యవస్థ అత్యంత ముఖ్యమని,దేశ ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ పాత్ర ఎంతో కీలకమని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆధునికీకరించిన విశ్వవిద్యాలయ శాఖను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యా ర్థులు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశ జనాభాలో 60 శాతం మంది 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారని, వారి మేధోశక్తికి తగిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. కష్ణా విశ్వవిద్యాలయ క్యాంపస్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తి స్థాయి బ్యాంకు శాఖగా రూపుదిద్దుకోవడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. గతంతో సరిపోల్చితే, జిల్లాల పునర్విభజన అనంతరం కష్ణాజిల్లా గణనీయంగా ఎంతో అభివద్ధి చెందుతుందని, వందల ఏళ్ల చరిత్ర ఉన్న మచిలీపట్నం పోర్టు పనులను వేల కోట్ల రూపాయలను కేటాయించి ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించడం ఎంతో విప్లవాత్మకమైన పరిణామమని అన్నారు, అలాగే సెప్టెంబర్ మొదటి వారం నుంచి మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కావడం ఎంతో శుభ సూచికమన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధునికమైన బ్యాంకు సేవలను కష్ణా విశ్వవిద్యాలయంకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగులతో పాటు పరిసరాల్లోని, ఆక్వా రైతులు, ప్రజలు కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. జ్ఞానమణి, రిజిస్టర్ ప్రొఫెసర్ ఎం.రామిరెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ డి సూర్యచంద్రరావు, మచిలీపట్నం తహసిల్దార్ శ్రీవిద్య, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ విజయవాడ మనీష్ కుమార్ సింగ్, రీజనల్ మేనేజర్ ఫణి రామ్ కుమార్, చీఫ్ మేనేజర్ మచిలీపట్నం మెయిన్ బ్రాంచ్ కె.రామారావు, చీఫ్ మేనేజర్ క్రెడిట్,ఎన్ పిఎ టి. ఏసు పాదం, చీఫ్ మేనేజర్ (ఆపరేషన్స్) మురళీధర్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక నెహ్రూచౌక్‌లో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరతూ ఎస్సీ,బిసి పరిరక్షణ సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రా గాబ్రియేలు, జై భీమ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఆర్.కష్ణారావు వేరు వేరుగా మున్సిపల్ కమిషనర్ వడ్లాది మురళీకృష్ణకు గురువారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ చౌక్ సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు స్థలం కేటాయించి, అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమైఖ్య సంఘం సభ్యులు గంజి వరప్రసాదరావు, బి.నాగేశ్వరరావు, కోరం రాజు, బి.రాంబాబు, బొడ్డు ప్రకాష్, సొసైటీ ట్రెజరర్ మల్లికార్జునరావు, సభ్యులు బి.గోవర్ధనరావు, డి.ఉపేంద్ర, జి.చంద్రశేఖర్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లస్థలాల లేఅవుట్ పరిశీలన

ప్రజాశక్తి-మోపిదేవి : గృహ నిర్మాణ పథకం కింద పేదలకు స్థలాలు మంజూరు చేసేటప్పుడు వారి భవిష్యత్తు గురించి ఆలోచించకుండా కరగట్టల కింద వరదలు వస్తే మునిగిపోయే లంకల్లో స్మశానాల పక్కన స్థలాలు ఎంపిక చేసి వాటిని లబ్ధిదారులకు బలవంతంగా అంటగట్టిన ఘన చరిత్ర అవనిగడ్డ నియోజకవర్గానికి దక్కిందని మాజీ ఉపసభాపతి బుద్ధప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 23వేల కోట్లతో భూములు కొని ఇళ్ల ప్లాట్లు పేదలకు ఇచ్చామని ఘనంగా చెప్పుకుంటున్న సీఎం జగన్ చిరువోలు గ్రామ లబ్ధిదారుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మోపిదేవి మండలం చిరువోలు గ్రామంలో నిరుపేద ఎస్సీ, బీసీలకు కేటాయించిన లేఔట్ ను ఆయన గురువారం పరిశీలించారు. పూర్తిగా స్మశానం పక్కన ఆర్ సి కరకట్ట స్థలంలో లే ఔట్ వేయటంతో భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను అధికారులకు, పాలకులకు, మీడియా దష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని లబ్ధిదారులు తెలిపారు. ఊరి చివర స్మశానం పక్కన ఇచ్చిన ఈ ప్లాట్లు తమకు వద్దని ఎన్నోసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవట్లేదని లబ్ధిదారులు మొరపెట్టుకున్నారు. స్మశానంలో ప్లాట్లు కేటాయిస్తే సమాధులు ఊర్లో కట్టుకోవాలా అంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ నిర్లక్ష్యం కారణంగానే ఈ గ్రామంలో ఎస్సీ బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణం ఈ సమస్యను పరిష్కరించాలని బుద్ధ ప్రసాద్ డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఎంపిపి అనగాని రవి

బడిఈడు పిల్లలంతా స్కూల్లోనే ఉండాలి : డిఇఒ

ప్రజాశక్తి-గన్నవరం : బడిఈడు పిల్లలందరూ పాఠశాలల్లో ఉండాలనే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తున్నదని జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానా తెలిపారు. గన్నవరం మండల అభివద్ధి అధికారి కార్యాలయంలో విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తిపై మండల విద్యాశాఖ అధికారులు, సచివాలయ సంక్షేమ మరియు విద్య సహాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆరు నుండి పద్దెనిమిది సంవత్సాల మధ్య ఉన్న ప్రతి బాలబాలికలు ఏదో ఒక పాఠశాలలో విద్యను అభ్యశించాలని, ఏ ఒక్కరూ ఏ ఒక్క కారణంతోనూ విద్యకు దూరం కాకూడదనే ఏకైక లక్ష్యంతో అందరూ పనిచేయాలని తెలిపారు. అందుకోసమే గ్రామ వాలంటీర్ల ద్వారా సర్వే నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో అందరూ భాగస్వాము లవ్వాలన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన గన్నవరం మండలపరిషత్ అధ్యక్షులు అనగాని రవి మాట్లాడుతూ విద్యకు సంబంధించిన అంశాలపై తనకు పూర్తి అవగాహన ఉన్నదని, విద్యకు ఉన్న విలువ తనకు, ఎమ్మెల్యే వంశీకి తెలుసునని, తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ విద్యాశాఖకు ఉంటుందని తెలిపారు. మండల అభివద్ధి అధికారి ఈ.సత్యకుమార్, గన్నవరం మండల విద్యాశాఖాధికారి ఆర్.బాలాసింగ్ మాట్లాడుతూ బడి బయటి పిల్లలను పాఠశాలలో చేర్చడానికి నూరుశాతం ప్రయత్నాలను కొనసాగిస్తామని తెలిపారు. మండల విద్యాశాఖాధికారిణి ఆర్.కమల, గొల్లనపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లి జగదీశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మోపిదేవిలో తెలంగాణ మంత్రి తలసాని

ప్రజాశక్తి-మోపిదేవి : స్వయంభూవుగా కొలువ తీరిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన మంత్రి తలసాని కి ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకొనగా ఆలయ పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ని ఆలయ మర్యాదలతో సత్కరించిన ఆలయ సహాయ కమిషనర్ స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్

మోపిదేవిలో స్వయంభూవుగా వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని (తెలంగాణ) సంగా రెడ్డి జిల్లా కలెక్టర్ ఎ శరత్ కుమార్ సకుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అత్యున్నత హెూదా గల అధికారి అయినప్పటికీ ఆధ్యాత్మిక సాంప్రదాయాలను పుణికి పుచ్చుకున్నట్లు గా సాదారణ భక్తుల తరహాలో స్వామి వారి ఆలయంకు విచ్చేసి ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ దంపతులను స్వాగతిస్తూ వేద మంత్రాలతో స్వామి వారికి విశేష పూజా కార్య క్రమాలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



మంత్రికి చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు



స్వామి సన్నిదిలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్‌కుమార్



రక్షాబంధన్ వేడుకలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : అన్నాతమ్ములకు అక్కా చెల్లెళ్లు రాఖీలు కట్టి రాకీబంధన్ వేడుకగా జరుపుకున్నారు. ఉయ్యూరు ఇంగ్లీషు మీడియం స్కూల్లో గురువారం రాఖీ పండుగ విద్యార్థినీ విద్యార్థులు సంతోషంగా నిర్వహించారు. విద్యార్థులకు విద్యార్థినిలు రాఖీలు కట్టి స్వీటు తినిపించారు. సోదరీ సోదరుల ప్రేమాలు రాగాలకు రాఖీ పండుగ ప్రతీక అని స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు అన్నారు. రక్షా బంధన్ ఉద్దేశాన్ని ఈసందర్భంగా విద్యార్థులకు వివరించారు. బాల బాలికలు ఉల్లాసంగా గడిపారు.

హమాలీలకు సమగ్ర చట్టం

రాష్ట్ర హమాలీల కన్వీనర్ కె.ఉమామహేశ్వరరావు డిమాండ్



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : హమాలీలకు సమగ్ర చట్టాన్ని తీసుకురావాలనీ రాష్ట్ర హమాలీల కన్వీనర్ కె.ఉమా మహేశ్వర రావు అన్నారు. స్థానిక నోవటెల్ హోటల్ సెంటర్లో మార్బుల్స్ జిల్లా ముఠా వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయని దీనిని చూస్తూ ఉంటే రాబోవు కాలంలో మన కడుపులు కాలటమేనని ఆయన అన్నారు. ముఠా కార్మికుల వలన యజమానికి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి వేల కోట్లలో ఆదాయం వస్తుందని వారన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది దేశంలో ఐదు కోట్ల పైబడి అమాలీలు ఉన్నారని వారు అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళన చేస్తే వారు స్పందించటం లేదని అటువంటి దీనమైన పరిస్థితిలో హమాలీ కార్మికులున్నారని వారన్నారు. నిత్యావసర వస్తువులు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఆకాశం అంటున్న క్రమంలో సామాన్య కూలి పని చేసుకునే హమాలీలు ఎలా బతుకుతారో ఈ ప్రజాప్రతినిధులు చెప్పాలని ఆయన అన్నారు. సెప్టెంబర్ 4న సిపిఎం తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు యూనియన్‌గా మద్దతు తెలపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు నగర ప్రధాన కార్యదర్శి యన్.కోటబాబు, హమాలీ యూనియన్ నగర కార్యదర్శి ఈశ్వరరావు అధ్యక్షులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం



సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల అవనిగడ్డ శివారు భారతీ హాస్పిటల్ సమీపంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రెండు గహాలు పూర్తిగా దగ్ధం కాగా ఆ రెండు కుటుంబాల వారు కట్టుబట్టలతో మిగడంతో కొడాలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓబులేశ్వర్ గుప్తా సాయం అందజేశారు. గురువారం ఆ కుటుంబాలను గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, వైసిపి నియోజకవర్గం సింహాద్రి వెంకటేశ్వరరావు తో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి కట్ట బియ్యం నిత్యవసర సరుకులు దుస్తులు వేయి రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, మాజీ ఉప సర్పంచ్ గాజుల జయ గోపాల్, పులిగడ్డ పంచాయతీ సభ్యులు మధు సోషల్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

లలిత స్మైల్ క్లినిక్ ప్రారంభం

విజయవాడ : విజయవాడ చెరుకుపల్లి వారి వీధి, గవర్నర్ పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన లలిత స్మైల్ క్లినిక్ అడ్వాన్స్ డెంటల్ కేర్ ను ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ దుర్గా క్షితిష్ కొత్తూరు,డా.వర్ణణ కొత్తూరు ప్రారంభించారు. గత 15 సంవత్సరాలుగా డెంటల్ రంగంలో విస్తత సేవలు అందిస్తున్న డాక్టర్ దుర్గాక్షితీష్ కొత్తూరు మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలను అందించే దడ సంకల్పంతో ఈ క్లినిక్ (విస్తరించడంలో భాగంగా)నూతన ప్రాంగణంలో ప్రారంభించామన్నారు. ఈ క్లినిక్ లో ఇంట్రా ఓరల్ కెమెరాలు వ్యాధి నిర్ధారణ కోసం డిజిటల్ ఎక్స్‌రే మిషన్లు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా ఆధునాతన పరికరాలు అందుబాటులో తెచ్చామన్నారు. డెంటిస్ట్రీ, ఇంట్రా ఓరల్ స్కానర్, కెమెరా, సెంట్రలైజ్డ్ సక్షన్, 100శాతం డిజిటల్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. డాక్టర్ వర్ణన కొత్తూరు మాట్లాడుతూ నూతన ప్రాంగణంలో క్లినిక్ సేవలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సువిశాలమైన పార్కింగ్ సౌకర్యం, ప్రశాంతమైన వాతావరణంలో అందరికీ అందుబాటులో ఉండేలా మల్టీస్పెషాలిటీ సేవలతో ఈ క్లినిక్ ప్రజలకు మరింత చేరువవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు డా.భవ్య లక్ష్మి, డాక్టర్ మానస, డా.హరిప్రియ, డా.పావని, డా.మనీషా, డా. సుధాకర్, డా.రవికాంత్, డా.క్రిష్ణ చైతన్య, డా.శ్వేత పాల్గొన్నారు.


క్లినిక్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ దుర్గా క్షీతిష్


మాట్లాడుతున్న సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ తిరుమలరావు

క్వాంటమ్ మెకానిక్స్‌పై పట్టు సాధించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు క్వాంటమ్ మెకానిక్స్‌పై పట్టు సాధించినప్పుడు మంచి ఉపాధి అవకాశాలను సాధింగచలరని బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (ముంబాయి) సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ తిరుమలరావు బిట్రా అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాల ఆధ్వర్యంలో 'బర్త్ ఆఫ్ క్వాంటమ్ మెకానిక్స్' అంశంపై సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ తిరుమలరావు బిట్రా మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలో అనేక ఆవిష్కరణలు రోజురోజుకు ముందుకు వస్తున్నాయన్నారు. అయితే క్లాసికల్ ఫిజిక్స్ పరిష్కరించలేని అనేక సమస్యలను క్వాంటమ్ మెకానిక్స్ పరిష్కరిస్తుందన్నారు. 20వ శాతాబ్ధం ప్రారంభంలో దీనిని అభివద్ధి చేయబడిందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా వస్తున్న మార్పులను విద్యార్థులు గమనిం చాలన్నారు. వాటి గురించి విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సభలో మరో సైంటిఫిక్ ఆఫీసర్ శ్వేతావర్మ మాట్లాడారు. కార్యక్రమంలో విభాగాధిపతులు సిహెచ్ నాగభూషణం, ఆర్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నందిగామ మున్సిపల్ సమావేశం జరుగుతున్న దశ్యం

వాడి వేడిగా నందిగామ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గందరగోళంగా సాగింది. నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ వరలక్ష్మి అధ్యక్షతన గురువారం కౌన్సిల్ సమావేశం జరిగింది. నందిగామ పట్టణంలో చేపడుతున్న అభివద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో పలు అంశాలను ఆమోదించారు. గాంధీ సెంటర్ విగ్రహాల విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఎవరిని అడిగి ఎన్టీఆర్ విగ్రహం అక్కడ పెట్టారని టిడిపి కౌన్సిలర్స్ ప్రశ్నించారు. విగ్రహాలు పెట్టే విషయంపై కమిషనర్ తో టిడిపి కౌన్సిలర్లు శాఖమూరి స్వర్ణలత కొంగర శ్రీకాంత్ కామసాని సత్యవతి తదితరులు వాగ్వివాదానికి దిగారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత , టిడిపి కౌన్సిలర్స్ కొంగర శ్రీకాంత్, కంసాని సత్యవతి, మండల కష్ణకుమారి, ఏచూరి రత్నకుమారి, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు,

దుర్గగుడిలో దేవాదాయ శాఖ కమిషనర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అమ్మ వారి ఆలయా నికి రాష్ట్ర దేవాదాయ కమీ షనర్ ఎస్.సత్య నారాయణ (ఐఎఎస్), విచ్చేయ గా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్య నిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.

మెగా అదాలత్‌పై దృష్టి సారించాలని వినతి

ప్రజాశక్తి - విజయవాడ : నగర వాప్తంగా "మెగా అదాలత్" కార్యక్రమాన్ని నిర్వహించి, విఎంసికి కోట్లాది రూపాయలు ఆదాయం తీసుకొచ్చే ప్రక్రియపై దృష్టి సారించాలని మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీ తులసి అన్నారు. ఈ మేరకు ఆమె గురువారం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు.

నేడు తనిష్క్‌లో బంగారు నాణెల ఆఫర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎం.జి.రోడ్డులోని తనిష్క్ ఆభరణాల షోరూమ్ నందు కొనుగోలుపై ఉచిత బంగారు నాణేల ఆఫర్‌ను శుక్రవారం కూడా కొనసాగిస్తున్నట్లు టైటాన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సి.కె. వెంకటరామన్ తెలిపారు. షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే అతి పెద్ద షోరూమ్ విజయవాడలో ప్రారంభించామని ప్రారంభ ఆఫర్‌గా ప్రతి కొనుగోలుపై బంగారు నాణెం ఆఫర్‌ను సెప్టెంబర్ 1వ తేదీన కూడా కొనసాగిస్తున్నామని నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షోరూమ్ నందు అన్ని రకాలైన డిజైన్లలో జ్యూయలరీ లభ్యమవుతుందని తెలిపారు.

కాలువలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

ప్రజాశక్తి-విజయవాడ : కాలువలను పరిశుభ్రంగా ఉంచడానికి నగర ప్రజల సహకారం ఎంతో అవసరమని నగర కమిషనర్‌స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.. మిషన్ క్లీన్ కష్ణ –గోదావరి కాలువుల (ఎంసి కెజిసి) లో భాగంగా నగరంలోని మూడు కాలువల ప్రక్షాళన నగరపాలక సంస్థ పనులను ప్రారంభించిందన్నారు. నగరంలో గుండా ప్రవహిస్తున్న బందరు కాలువ, ఏలూరు, రైవస్ కాలువలు కీలకమైన జలమార్గాలుగా పనిచేస్తాయన్నారు. నీటిపారుదల, నీటి సరఫరా, మొత్తం పర్యావరణ వ్యవస్థ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పర్యావరణాన్ని కాపాడటంలో ప్రజలు తమవంతు పాత్ర పోషించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణా చర్యలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. సమస్త జీవవాళి మనుగడకు అవసరమైన పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సి ఉందన్నారు. రాబోయే తరాలకు ఆరోగ్యమైన భవిష్యత్తును అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ప్రతిఒక్కరూ బాధ్యతగా పాటించాలని కోరారు. కెనాల్ బండ్స్ సుందరీకరణలో భాగంగా కాలువల ప్రక్కన ఉన్నటువంటి చెత్త వ్యర్థాలను వేయకుండా జల కాలుష్యాన్ని తగ్గించి ప్రజల జీవితాలకు హాని తగ్గించే విధంగా చెయ్యాలన్నారు. కాలువలలో చెత్త, బిల్డింగ్ వ్యర్థాలను వేయరాదని అలాగే విజయవాడ నగరములో ఉన్న మూడు కాలువలను ఎల్లపుడు పరిశుభ్రముగా ఉంచాలని అన్నారు.

అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ నూతన వెంచర్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అతి పెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్‌లో ఒకటైన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ ఇంటిగ్రేటెడ్ వెంచర్లను ప్రారంభించినట్లు సంస్థ డైరెక్టర్ రాకేష్ రెడ్డి తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలోల మాట్లాడుతూ అపర్ణ సినర్జీ పేరుతో నూతన వెంచర్లను ప్రారంభించామన్నారు. గండి మైసమ్మ వద్ద నిర్మించనున్న హై ఎండ్ గేటెడ్ కమ్యూనిటీ అపార్టుమెంట్ సముదాయంగా తీర్చిదిద్దనున్నామని తెలిపారు. ఇది గేటెడ్ కమ్యూనిటీలో 28.5 ఎకరాల స్థలంలో విస్తరించి ఉందన్నారు. 1251 చదరపు అడుగులు నుండి 2307 చదరపు అడుగులు వరకు విస్తీర్ణం కలిగిఉందని తెలిపారు. అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ తమ కార్యకలాపాలు ప్రారంభించిన నాటి నుండి 65 రెసిడెన్షియల్ ప్రాజెక్టులను విజయవంతంగా ప్రారంభించినట్లు తెలిపారు.

విద్యుత్ కోతలపై రోడ్డెక్కిన జనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో గురువారం రాత్రి అప్రకటిత విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడటంతో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. 65వ జాతీయ రహదారిపై గ్రామస్తులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో హైదరాబాద్ వైపు, విజయవాడ వైపు వెళ్లే వాహనాలు వారి స్థాయిలో నిలిచిపోయాయి. పార్టీలకతీతంగా గ్రామస్తులంతా కలిసి రోడ్డుపై బైఠాయించారు. అప్రకటిత విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రాత్రుల సమయంలో విద్యుత్ అంతరాయం కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - వీరులపాడు ఆపదలో ఉన్న వారి ప్రాణాలు రక్షించేందుకై, జనసేన పార్టీ ఆధ్వర్యంలో యువకులు రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల యువకులతో పాటు జుజ్జూరు గ్రామ యువకులు, పాల్గొన్నారు.

వీడ్కోలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మున్సిపాలిటీ టిపిఒ ఝాన్సీ ప్రమోషన్‌పై విశాఖపట్నం వెళ్తు న్న సందర్భంగా క మిషనర్ డాక్టర్ ఎస్.జయరాం, ఎఇ ఫణి శ్రీనివాస్, కౌన్సిలర్ యాకూబ్ ఆలీ, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

సంబరాలు

ప్రజాశక్తి - వత్సవాయి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతోన్న సందర్భంగా తెదేపా నేతలు సంబరాలు చేపట్టారు. యువనేతకు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. యువగళం 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామం నందు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పోలమాలు వేసి నివాళులర్పించారు.

నందిగామ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా ముందుకుసాగుతోన్న సందర్భంగా తెదేపా నేతలు సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

వడ్డెర విమోచన దినోత్సవం

ప్రజాశక్తి - వత్సవాయి : మక్కపేట గ్రామంలో వడ్డెర సంఘం నాయకులు పెనుగొండ రామకోటి ఆధ్వర్యంలో వడ్డెర విమోచన దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు వడ్డెర జండను ఆవిష్కరించారు. చట్ట సభల్లో ప్రాధాన్యత కల్పించాలని శాసన మండలిలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించింది వైఎస్ జగన్ మాత్రమే అని అన్నారు.

పంటల పరిశీలన

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో బోదవాడ తాటిగుమ్మి జుజ్జూరు, చెన్నారావు పాలెం గ్రామంలో మొక్కజొన్న ప్రతి పంటలను శాస్త్రవేత్తలు గురువారం పరిశీలించారు. తేలికపాటి నెలలో వేసిన మొక్కజొన్న ప్రతి పంటలలో పెరుగుదల తగ్గి మొక్కజొన్న పైరు ఎండిపోవడం జరిగినది. ప్రత్తి పంటలో ముఖ్యంగా తామర పురుగు నల్లి తెల్ల దోమ, పచ్చదోమ ఉధతి ఎక్కువగా ఉండి మొక్కలను పెలుసుగా మారినట్లు తెలిపారు. ఎక్కడైతే నల్ల రేగడి భూముల్లో మొక్కజొన్న పంటకు 13-0-45 ఒక శాతం వారం రోజుల వ్యవధిలో సుమారు మూడు నుంచి నాలుగు సార్లు పిచికారి చేసుకోవడం వలన బెట్ట పరిస్థితుల నుండి పైరును కాపాడొచ్చన్నారు.

రాఖీ సందడి

జగ్గయ్యపేట: పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర స్వగహంలో గురువారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ మహత్తరమైన పండుగ సందర్భంగా పట్టణ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. నేను నీకు రక్ష – నాకు నువ్వు రక్ష అనే భావాన్ని తెలిపే రాఖీ పౌర్ణమి వేడుకలను వినూత్న పద్ధతిలో గురువారం విజ్ఞాన్ స్కూల్‌లో నిర్వహించారు. సోదర సోదరీమణుల మధ్య ఉండే ప్రేమానురాగాలను తెలిపే రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం విజ్ఞాన్ హైస్కూల్‌లో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బాలబాలికలు రాఖీ అనే అక్షరాకతి వచ్చేలా ఏర్పడి తమ ఉత్సాహాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు సరిత, సుమలత, కళ్యాణి, పాల్గొన్నారు.

మైలవరం : మైలవరంలోని వివిధ కళాశాలలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ వేద ఆధ్వర్యంలో గురువారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు సిహెచ్.సుధాకర్, మైలవరం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.చరణ్, వి.అజయ్‌లకు కళాశాలలోని విద్యార్థులు రాఖీలు కట్టి అన్నా చెల్లెలు అనుబంధాన్ని చాటి చెప్పారు. ఆత్మీయత అనురాగాలకు ప్రతీక ఎస్ఎఫ్ఐ నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. గర్ల్స్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : రాఖీ పండుగ సందర్భంగా కేతనకొండ ఎంపిటిసి సభ్యులు కొమ్మూరు రామకోటేశ్వరావు (బాల)కు జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాఖీ కట్టారు.


రాఖీ కడుతున్న శ్రీదేవి